www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 251 | మంగళవారం | 11- 02 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## పేద ప్రజలకు సొంత ఇల్లు దక్కించేంతవరకు పోరాడుతాం




3

# హైడ్రాకు మరో కీలక బాధ్యత

- ఇసుక తవ్వకాలు, రవాణాపై కీలక నిర్ణయం
- ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక అందించేలా చర్యలు
- ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపాలి
- ఇసుక రీచ్‌ల వద్ద 360 డిగ్రీల కెమెరాలు, సోలార్ లైట్స్ ఏర్పాటు చేయాలి
- సీఎం రేవంత్






తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణలో ఇసుక తవ్వకాలు, రవాణాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. అందులోభాగంగా ఉన్నతాధికారులకు సోమవారం హైదరాబాద్‌లో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సామాన్య వినియోగదారులకు తక్కువ ధరకే ఇసుక లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి పేదలకు ఇసుక అందుబాటులో ఉండేలా పటిష్టమైన చర్యలకు ఉపక్రమించాలని చెప్పారు.

ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపాలని ఈ సందర్భంగా ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇసుక రీచ్‌ల వద్ద తరచూ తనిఖీలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఉన్నతాధికారులకు

2

## రాష్ట్ర ప్రభుత్వాలపై సుప్రీం సీరియస్



తొలిఅడుగు, న్యూఢిల్లీ : ప్రజా ప్రతినిధుల కేసుల విచారణ వేగవంతంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. సుప్రీంకోర్టు ఆదేశాలను బేఖాతరు చేయడంపై రాష్ట్ర ప్రభుత్వాలపై సుప్రీం ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. కొన్ని రాష్ట్రాలలో ఇంకా ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయకపోవడంపైనా అసహనాన్ని వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌కు నోటీసులు జారీ చేసిన సుప్రీం కోర్టు.. తదుపరి విచారణను మార్చి4కు వాయిదా వేసింది. సుప్రీంకోర్టులో దాఖలైన ఒక ప్రజా ప్రయోజన వాజ్యాన్ని అనుమతించి సుప్రీం కోర్టు ఈరోజు (సోమవారం) విచారణ

2

## చరిత్రలోనే అతి పొడవైన ట్రాఫిక్ జామ్



తొలిఅడుగు డెస్క్ : ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు రోజురోజుకు లక్షలాది మంది భక్తులు తరలివెళ్తున్నారు. ఈ క్రమంలో ఆయా ప్రాంతాల్లోని అనేక చోట్ల పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ అవుతుంది. ప్రధానంగా జబల్‌పూర్-కట్నీ-సియోని వంటి ప్రాంతాల్లో ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుంది. దీంతో ప్రయాగ్‌రాజ్ చేరుకునేందుకు అనేక మంది భక్తులకు ఎక్కువ సమయం పడుతుంది. పలు నివేదికల ప్రకారం 500

2

## మామ లైంగిక వేదింపులు.. భర్త వరకట్న వేధింపులు



తొలిఅడుగు, హైదరాబాద్ : పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని పోచమ్మ వాడకు చెందిన రావుల మారుతి ప్రసాద్ అనే వ్యక్తికి ఖమ్మం జిల్లాకు చెందిన మౌనిక అనే యువతితో సుమారు నాలుగు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి రెండు సంవత్సరాల బాబు ఉన్నాడు. గత నెల 12వ తారీఖున మౌనికను భర్త, మామ.. ఇద్దరు కలిసి మంథనిలో వారి ఇంటి నుంచి గెంటివేశారు. దీంతో మౌనిక పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేసిన అనంతరం

2

### ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన

## అల్లు అర్జున్ మామ



తొలిఅడుగు, హైదరాబాద్ : హైదరాబాద్ మహానగరంలో బంజారా హిల్స్‌లోని కేబీఆర్ పార్క్ వద్ద రహదారి

2

## సీఎం చంద్రబాబుకు వైఎస్ షర్మిల లేఖ



తొలిఅడుగు, అమరావతి : కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగా నగర ప్రజలకు చేసిన సేవలకు

2

### విద్యార్థులకు గుడ్‌న్యూస్..

## వరుసగా 3 రోజుల సెలవులు!




తొలిఅడుగు, హైదరాబాద్ : సెలవుల కోసం పాఠశాల విద్యార్థులే కాదు.. కాలేజీ

2

# వివేకా హత్య కేసుపై విచారణ

- కొన్ని ఆడియోలపై పూర్తి స్థాయిలో విచారణ
- వెలుగులోకి కీలకమైన అంశాలు
- ఈనెల 27కు తదుపరి విచారణను వాయిదా




తొలిఅడుగు, హైదరాబాద్ : మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసుపై తెలంగాణ హైకోర్టులో ఈరోజు (సోమవారం) విచారణ జరిగింది. అప్రూవర్‌గా మారిన దస్తగిరిని సాక్షిగా పరిగణించడంపై హైకోర్టులో అవినాష్ రెడ్డి, శివశంకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి సవాల్ చేశారు. ఈ కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరిని 2024 జులై 25న సీబీఐ సాక్షిగా పెట్టింది. దస్తగిరిని సీబీఐ సాక్షిగా పరిగణించడంతో అవినాష్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించింది. ప్రతివాదులుగా సీబీఐకి, దస్తగిరికి నోటీసులు ఇచ్చిన కోర్టు తదుపరి విచారణను ఈనెల 27కు వాయిదా వేసింది.

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న ఏ4 దస్తగిరి అప్రూవర్‌గా మారిన తర్వాత ఈ కేసులో కీలకమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి.

2

# చరిత్రలోనే అతి పొడవైన ట్రాఫిక్ జామ్

మొదటిపేజీ తరువాయి కిలోమీటర్ల పొడవున ట్రాఫిక్ జామ్ ఉందని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఇది చరిత్రలోనే అతి పొడవైన ట్రాఫిక్ జామ్‌లలో ఒకటని చెబుతున్నారు. అయితే ప్రయాగ్‌రాజ్ కుంభమేళా సందర్శన కోసం వెళ్ళే వారు ఈ ట్రాఫిక్ పరిస్థితులను ముందుగా తెలుసుకుని వెళ్లాలని సూచిస్తున్నారు. ట్రాఫిక్ రద్దీ, రహదారి మూసివేత మార్గాల గురించి రియల్ టైమ్ అప్‌డేట్‌లు తెలుసుకోవడం ద్వారా మీరు సులభంగా మీ గమ్యానికి చేరుకోవచ్చు. గూగుల్ మ్యాప్స్ ఈ విషయంలో మీకు కీలక సమాచారాన్ని ప్రత్యేకంగా అందిస్తున్నాయి.

# విద్యార్థులకు గుడ్‌న్యూస్.. వరుసగా 3 రోజుల సెలవులు!



మొదటిపేజీ తరువాయి విద్యార్థులు కూడా ఎదురుచూస్తుంటారు. ఈ నేపథ్యంలో వరుసగా మూడు రోజులు సెలవులు రానున్నాయి. దీంతో విద్యార్థులు, ఉద్యోగులకు పండగే. ఫిబ్రవరి 14, 15,16 తేదీలలో సెలవులు వస్తున్నాయి.ఇక ఉద్యోగులు ఆదివారం కాకుండా వారంలో ఇంకో ప్రత్యేక సెలవేదైనా వచ్చిందో ఇక ఎంజాయ్ అనే చెప్పాలి. ఇలా ఒక్కరోజు సెలవు వస్తేనే విద్యార్థులు, ఉద్యోగులు సంబరపడిపోతుంటారు. అలాంటిది వరుసగా మూడు రోజులు సెలవు వస్తే ఎగిరిగంతేస్తారు విద్యార్థులు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు, ఉద్యోగులకు ఈ నెలలో వరుస సెలవులు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫిబ్రవరి 14,15, 16 మూడురోజులు సెలవులు వుండే అవకాశం కనిపిస్తోంది.

# ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అల్లు అర్జున్ మామ

మొదటిపేజీ తరువాయి

మామ, కాంగ్రెస్ పార్టీ నేత చంద్రశేఖర్ రెడ్డి కోరారు. అందులోభాగంగా సోమవారం గ్రీన్ లాండ్స్‌లోని మహాత్మ జ్యోతి రావు పూలే భవనంలో నిర్వహిస్తున్నప్రజావాణికి ఆయన ఫిర్యాదు చేశారు. ఈ రహదారి విస్తరణలో భాగంగా తన ప్లాట్‌లో ఓ వైపు 20 అడుగులు, మరో వైపు 36 అడుగుల భూమి సేకరించే అంశంపై వివరణ ఇవ్వాలంటూ అధికారులను ఆయన కోరారు. కేబీఆర్ పార్క్ చుట్టూ జంక్షన్ల అభివృద్ధి చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గతంలో కీలక నిర్ణయం తీసుకొంది. అందుకోసం రూ. 1,100 కోట్లు నిధులను ప్రభుత్వం కేటాయించిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ మహానగరంలోని రహదారులన్నీ నిత్యం ట్రాఫిక్‌తో సతమతమవుతోన్నాయి. ఈ ట్రాఫిక్ కష్టాలను తొలగించేందుకు నగరంలోని వివిధ కీలక ప్రాంతాల్లో జంక్షన్లు అభివృద్ధికి గ్రేటర్ హైదరాబాద్ మున్సిఫల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) కసరత్తు చేస్తోంది. అందులోభాగంగా తొలి దశలో కేబీఆర్ పార్క్ చుట్టూ 6 కూడళ్లను అత్యాధునికంగా తీర్చిదిద్దాలని నిర్ణయించింది.

# మామ లైంగిక వేదింపులు.. భర్త వరకట్న వేధింపులు

తల్లిదండ్రుల వద్దకు ఖమ్మం జిల్లాకు వెళ్లిపోయింది. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి నెల రోజులు గడుస్తున్నా పోలీసులు కనీసం చర్యలు తీసుకోవడం లేదని మౌనిక ఆందోళనకు దిగింది. తనకు న్యాయం జరగడం లేదని.. తనకు ఒక బాబు ఉన్నాడని.. ప్రస్తుతం మళ్లీ ఏడు నెలల గర్భవతినని ఆవేదన వ్యక్తం మంథని అంబేద్కర్ చౌరస్తాలో బైఠాయించింది. మౌనిక మీడియాతో మాట్లాడుతూ తన భర్త ఏ పనిలేక ఖాళీగా తిరుగుతూ తాగి వచ్చి కట్నం కోసం వేధిస్తున్నాడని, మామ దగ్గరకి వెళ్లమని చిత్రహింసలకు గురి చేస్తున్నారంటూ ఆరోపించింది. మంథని పోలీస్ స్టేషన్లో గత నెల 12 న ఫిర్యాదు చేశానని, నెల రోజులు గడుస్తున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది .

# రాష్ట్ర ప్రభుత్వాలపై సుప్రీం సీరియస్

మొదటిపేజీ తరువాయి చేపట్టింది. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్‌మోహన్‌ల ధర్మాసనం విచారణ జరిగింది.

అమికస్‌క్యూరీ విజయ్ అన్సారియా దాఖలు చేసిన స్టేటస్ నివేదికను ధర్మాసనం పరిశీలించింది. తన నివేదికలో పేర్కొన్న అనేక విషయాలను కోర్టుకు అమికస్‌క్యూరీ నివేదించింది. “42 మంది ప్రస్తుత లోక్‌సభ ఎంపీలపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. కొన్ని చోట్ల 30 ఏళ్ల నుంచి ప్రజా ప్రతినిధులపై క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. దేశంలో చాలా రాష్ట్రాల్లో ప్రజాప్రతినిధుల కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు ఇప్పటికీ లేవు. మిగిలిన కేసులతో కలిపి విచారణ చేస్తున్నారు తప్ప... ప్రాధాన్యత కూడా ఇవ్వడం లేదు. దేశంలో ప్రజా ప్రతినిధుల కేసులు పెండింగ్‌లో ఉండటానికి ప్రత్యేకంగా విచారించే కోర్టులు లేకపోవడం ఒకటి. నిందితులుగా ఉన్న వారు ఏళ్ల తరబడి కోర్టుల్లో విచారణకు హాజరుకావడం లేదు.. ఇది మరో కారణం. సాక్షులకు ఏళ్ల తరబడి సమన్లు జారీ చేయడం లేదు, మరొకొన్ని అందించకపోవడం మరో కారణం. దేశంలో దాదాపు అన్ని చోట్ల ఇదే రకమైన పరిస్థితి ఉంది. ఢిల్లీ లాంటి చోట్ల ప్రత్యేక కోర్టులు ఈ కేసులు విచారిస్తున్నా.... చాలా రాష్ట్రాల్లో పరిస్థితి భిన్నంగా ఉందని” అమికస్‌క్యూరీ తెలిపారు.

హైకోర్టులకు ఈ కేసుల వివరాలపై నివేదిక కోరినా... సరిగా స్పందించక పోవడంతో అందుబాటులోకి వచ్చిన వివరాలతో నివేదిక అందించినట్లు అమికస్‌క్యూరీ పేర్కొన్నారు. క్రిమినల్ కేసులు ఉంటే 4వ తరగతి ఉద్యోగిగా అనర్హులు అవుతారని కానీ ప్రజా ప్రతినిధులుగా ఎలా అని ధర్మాసనం ప్రశ్నించింది. చాలా మంది ప్రజాప్రతినిధులపై డ్రగ్స్, ఆహార కల్తీ, కిడ్నాప్ కేసులు కూడా ఉన్నాయని పిటిషనర్ తరపు న్యాయవాది వికాస్ సింగ్.. కోర్టుకు చెప్పారు. అలాంటి వారు ప్రజాప్రతినిధులుగా ఉండటానికి వీల్లేదని ప్రజాప్రాతినిధ్య చట్టం స్పష్టంగా చెపుతోందన్నారు. 46, 47 మంది ఎంపీలపై కిడ్నాప్ కేసులు కూడా ఉన్నాయని లాయర్ వికాస్ సింగ్ తెలిపారు. ప్రతి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నేర చరిత్ర ఉన్న వారిని తమ కార్యవర్గంలో (ఆఫీస్ బేరర్‌గా కూడా) ఉంచకుండా ఈసీ నిబంధనలు విధించాలని అమికస్‌క్యూరీ కోరారు. ఇందుకు సంబంధించి ఈసీ మార్గదర్శకాలు ఉన్నాయని వాటిని వెంటనే అమల్లోకి తీసుకురావాలని అమికస్‌క్యూరీ అన్నారు. అలా చేస్తే రాజకీయ పార్టీలను రిమోట్ కంట్రోల్ ద్వారా నియంత్రించినట్లు అవుతుందని... అమలు చేయడంలో కొన్ని సమస్యలు వస్తాయి కదా అని జస్టిస్ మన్మోహన్ ప్రశ్నించారు.

# సీఎం చంద్రబాబుకు వైఎస్ షర్మిల లేఖ

మొదటిపేజీ తరువాయి సేవలకు గుర్తుగా విజయవాడ పశ్చిమ బైపాస్ జాతీయ రహదారికి ఆయన పేరు పెట్టాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విజ్ఞప్తి చేశారు. ఈ రహదారికి ఆయన పేరు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన తాము కోరుతున్నామన్నారు. అందుకోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును ఆమె కోరారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు వైఎస్ షర్మిల సోమవారం లేఖ రాశారు.

వంగవీటి మోహన్ రంగా ప్రజలకు చేసిన సేవలు అనిర్వచనీయమని వైఎస్ షర్మిల అభివర్ణించారు. సామాజిక న్యాయంపై దృష్టి సారించి.. అణగారిన వర్గాల సంక్షేమం కోసం ఆయన వాదించారని ఆమె పేర్కొన్నారు. భూమి లేని వారికి భూ పంపిణీ చేసి.. ప్రజల గుండెల్లో రంగా చిరస్మరణీయమైన ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తి వంగవీటి మోహన రంగా అని వైఎస్ షర్మిల అభివర్ణించారు. ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ విజయవాడ పశ్చిమ బైపాస్ జాతీయ రహదారికి “వంగవీటి మోహన రంగా బైపాస్ జాతీయ రహదారిగా పేరు పెట్టాలన్నారు. అందుకు సంబంధించిన ప్రతిపాదనలు కేంద్రానికి పంపాలంటూ సీఎం చంద్రబాబును రాసిన లేఖలో ఆమెను కోరారు. గుంటూరు జిల్లా కాజా టోల్ గేట్ నుంచి గన్నవరం సమీపంలోని చిన్న అవుటుపల్లి వరకు..ఈ జాతీయ రహదారిని నిర్మించారన్నారు. సుమారు 47.8 కిలోమీటర్ల మేర దూరమున్న ఈ విజయవాడ పశ్చిమ జాతీయ బైపాస్ రహదారి పూర్తి కావడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఈ ఆరు వరుసల జాతీయ రహదారి కారణంగా విజయవాడ వాసులకు ట్రాఫిక్ కష్టాలు కొంత మేర గట్టెక్కుతాయని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అయిన తర్వాత..అటు గుంటూరు నుంచి విజయవాడ వరకు భారీగా ట్రాఫిక్ ఏర్పడుతోంది. అదీకాక కోల్‌కతా, చెన్నై జాతీయ రహదారి కూడా కావడంతో.. భారీ వాహనాలు సైతం విజయవాడ మహానగరం మీదగా వెళ్లాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాంటి వేళ.. గుంటూరు జిల్లాలోని మంగళగిరి సమీపంలోని కాజా నుంచి గన్నవరం సమీపంలోని పెద్ద అవుటుపల్లి వరకు ఆరు లైన్లతో జాతీయ రహదారిని నిర్మించారు. దీని వల్ల విజయవాడ మహానగరంలో ట్రాఫిక్ సమస్య దాదాపుగా కనుమరుగుకానుంది. ఇక ఈ జాతీయ రహదారి మరికొద్ది రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి రానుంది. అలాంటి సమయంలో.. ఈ రహదారికి వంగవీటి మోహన్ రంగా పేరు పెట్టాలని సీఎం చంద్రబాబుకు పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కోరారు.

# వివేకా హత్య కేసుపై విచారణ

మొదటిపేజీ తరువాయి దస్తగిరి అప్రూవర్‌గా మారి ఆ కేసుకు సంబంధించిన వివరాలను సీబీఐ ముందు వెల్లడించడంతో ఎంపీ అవినాష్ రెడ్డి, తండ్రి భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి పాత్ర బట్టబయలైంది. ఒక పథకం ప్రకారమే హత్యకు పాల్పడ్డారని ముఖ్యంగా దస్తగిరికి డబ్బు ఆశ చూపడం.. దస్తగిరి, గంగిరెడ్డి మాట్లాడిని కొన్ని ఆడియోలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపిన సమయంలో దస్తగిరి అప్రూవర్‌గా మారి హత్యకు సంబంధించిన అంశాలను సీబీఐకి చెప్పారు.

తాను అప్రూవర్‌గా మారాను కాబట్టి తనను సాక్షిగా పరిగణించాలంటూ గత ఏడాది జూలై నెలలో సీబీఐ కోర్టులో దస్తగిరి పిటిషన్ వేశారు. దస్తగిరి వాదనలు విన్న సీబీఐ కోర్టు.. దస్తగిరిని ఈకేసులో నిందితుడిగా కాకుండా సాక్షిగా పరిగణిస్తున్నామంటూ స్పష్టం చేసింది. అయితే సాక్షుల వాంగ్మూలాలు, నిందితుల విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో దస్తగిరిని సాక్షిగా చేస్తూ సీబీఐ కోర్టు పరిగణించడాన్ని తెలంగాణ హైకోర్టులో సవాల్ చేశారు అవినాశ్ రెడ్డి, దేవిరెడ్డి శంకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి. దీనిపై విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు.. సీబీఐ, దస్తగిరికి నోటీసులు ఇచ్చింది. ఈనెల 27కు తదుపరి విచారణను వాయిదా వేసింది హైకోర్టు. ఇందులో ప్రతివాదులుగా ఉన్న సీబీఐ, దస్తగిరి కౌంటర్ చేయాల్సి ఉంటుంది.

# హైడ్రాకు మరో కీలక బాధ్యత

మొదటిపేజీ తరువాయి ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. వీటిని జిల్లాల వారీగా కలెక్టర్లు, ఎస్పీలకు బాధ్యతలు అప్పగించాలన్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే బాధ్యతను హైడ్రాకు అప్పగిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ప్రకటించారు. అలాగే ఇసుక అక్రమ రవాణాపై విజిలెన్స్, ఎన్ ఫోర్స్‌మెంట్ నిఘా ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నారు.

ఇక ప్రతీ ఇసుక రీచ్‌ల వద్ద 360 డిగ్రీల కెమెరాలు, సోలార్ లైట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టు దిట్టమైన ఫెన్సింగ్‌తో పాటు ఎంట్రీ, ఎగ్జిట్‌లు ఏర్పాటు చేయాలంటూ అధికారులకు సీఎం రేవంత్ కీలక సూచనలు చేశారు. రవాణాకు సంబంధించి రిజిస్టర్డ్ లారీలను ఎంప్యానెల్ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.

ఇసుక బుక్ చేసిన 48 గంటల్లోగా వినియోగదారుడికి చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏరియాల వారీగా సమీప రీచ్‌ల నుంచి వినియోగదారుడికి ఇసుక చేరేలా వ్యవస్థ పటిష్టంగా ఉండాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేయాలని వివరించారు. సమస్య వచ్చిన వెంటనే పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. నిర్ణీత ధరకు మాత్రమే ఇసుక అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇసుక రవాణా చేసే వాహనాలకు ట్రాకింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసి అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయాలని అధికారులకు సీఎం సూచించారు. అలాగే ఆన్ లైన్ బుకింగ్ విధానంలో పలు మార్పులకు సంబంధించి సీఎం రేవంత్ ఈ సందర్భంగా పలు కీలక సూచనలు చేశారు.

ఆఫీస్ టైమింగ్స్‌లో బుకింగ్ చేసుకునేలా బుకింగ్ వేళల్లో మార్పు తీసుకు రావాలన్నారు.




అక్రమ రవాణాకు సహకరించే అధికారులపై వేటు తప్పదని సీఎం రేవంత్ హెచ్చరించారు. అందులో ఎవ్వరినీ ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. అవసరమైతే తానే స్వయంగా రంగంలోకి దిగి ఆకస్మిక తనిఖీలు చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పారదర్శకంగా అక్రమాలకు తావు లేకుండా పర్మినెంట్ ఉద్యోగులకు బాధ్యతలు అప్పగించాలని ఈ సందర్భంగా ఉన్నతాధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు.

# గొర్రెల స్కీం పేరుతో కోట్లు దోచుకున్నది మాజీ మంత్రి ,ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు

- సిద్దిపేట యాదవులకు హరీష్ రావు
- ఒరగబెట్టింది ఏమిలేదు...
- అగ్రవర్ణ కులాలకు ఏసీ ఫంక్షన్ హాల్.. యాదవులకు రేకుల షెడ్ల
- డి డి లు కట్టించుకొని గొర్రెలు ఇవ్వకుండా జాప్యం చేసింది మీరు కాదా?...
- శ్రీ కృష్ణ యాదవ కమ్యూనిటీ నియోజకవర్గ ప్రధానకార్యదర్శి మీసం మహేందర్ యాదవ్



తొలిఅడుగు, చిన్నకోడూర్, ఫిబ్రవరి 10 : గొర్రెల స్కిం పేరుతో యాదవ్ లను మోసం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వంమేనని మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... గత ప్రభుత్వ హయంలో యాదవులకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. గొర్రెల స్కీమ్ తో కోట్లు సంపాదించుకొని యాదవులను మోసం చేసింది మీరు కాదా అన్నారు. గొర్రెల పథకం పేరున డబ్బులు కట్టించుకొని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చేవరకు కూడా డిడి డబ్బులు వాడుకుంది మీ ప్రభుత్వమే అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదవులు కట్టినా డీడీ డబ్బులను తిరిగి ఇచ్చి వారిని ఆదుకున్నాడన్నారు. గొర్రెల పథకం పేరుతో కోట్లు సంపాదించుకున్న బీఆర్ఎస్ దళారీలను బతికించి, బీఆర్ఎస్ నాయకులు బతికారు అన్నారు. గొల్ల కురుమల పథకం పేరుతో కాగితాలతో లబ్ధి పొందారని, గొర్రెలతో మాత్రం లబ్ధి పొందలేదన్నారు. అగ్రవర్ణ కులాలకు ఏసీ ఫంక్షన్ హాల్ కట్టించి, యాదవులకు రేకుల షెడ్ల అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ హయంలోనే అణగారిన వర్గాలకు ఏ మేలు జరగలేదన్నారు. యాదవుల ఉసురు తగిలే బీఆర్ఎస్ కొట్టుకుపోయారన్నారు. ఇకనైనా అబద్ధాలు చెప్పడం మానుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుకు సూచించారు. అంతేకాకుండా గత బిఆర్ఎస్ హయంలో సమగ్ర కుటుంబ సర్వే పేరుతో లెక్కలు కూడా రాసుకొని ఆ లెక్కలు ఏం చేశారో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర యాదవ సమ్మేళనం జిల్లా యూత్ అధ్యక్షులు సందబోయిన పర్శరాం యాదవ్, ఉపాధ్యక్షులు బుద్ధి రమేష్ యాదవ్, నాయకులు పొన్నల రాజేష్, కొమ్ము ప్రశాంత్, పాకాల భూపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ లో కూడా కాషాయం జెండా ఎగరటం ఖాయం :

- మండల మోర్చా యువ నాయకుడు యడవల్లి సాయి



తొలిఅడుగు, దమ్మపేట, ఫిబ్రవరి 10 : దమ్మపేట మండలం కొత్తపేట గ్రామం : ఢీల్లీ లో బీజేపీ గెలిచినందున ఢిల్లీ ప్రజలకు బీజేపీ పార్టీ తరుపున శు భాకాంక్షలు తెలియజేసారు మండల యువ మోర్చా విభాగ నాయకుడు వై .సాయి, తెలంగాణా లో కూడా వచ్చే ఎలక్షన్స్ లో అధికారం లోకి వస్తాం, కెసిఆర్ అండ్ రేవంత్ రెడ్డి నీ తెలంగాణ నుండి తరిమి కొడతాం అని అన్నారు, పంచాయతీ ఎన్నికలలో నేను బీజేపీ పార్టీ నుండి పోటీ లో ఉంటానని గెలుస్తాను అని అన్నారు,కాంగ్రెస్ ఉద్యోగాల పేరుతో యువత కి అన్యాయం చేసింది అని అన్నారు వచ్చే నెలలో సెక్రటరియేట్ నీ ముట్టడిస్తాం అని అన్నారు,హిందూ దర్మం కోసం ప్రాణాలు అర్పిస్తాం అన్నారు.

# శంకరయ్య కుంట నాగిరెడ్డి చెరువును సందర్శించిన సిద్దిపేట జిల్లా ఫిషర్మెన్ ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేష్.



తొలి అడుగు, చిన్నకోడూరు, ఫిబ్రవరి 10 : సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రంలోని శంకరయ్య కుంట గ్రామంలో నాగిరెడ్డి చెరువును సందర్శించిన సిద్దిపేట జిల్లా ఫిషర్మెన్ ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... చెరువులో నీరు తగ్గుముఖం పట్టాయని అన్నారు. చెరువులో చేపలు చిన్న చిన్న గా ఉండడంతో ప్రత్యామ్నాయంగా ఈ చెరువులోకి నీరును నింపేటువంటి కాల్వను ఏర్పరచాలని గ్రామస్తులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. చెరువును సందర్శించి ఇంకేమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా గుండు వెంకటేష్ మత్స్యకారులకు సూచించారు. గ్రామ మత్స్యకారులు గుండు వెంకటేష్ ను తమ గ్రామానికి విచ్చేసిన సందర్భంగా ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏర్వ సత్యనారాయణ, నగరం రాజు, ఎర్వ బాలయ్య, కాముని యాదగిరి, కాముని బాలరాజు, కాముని కనకరాజు, ఏర్వా బాలయ్య , సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు బి ఆర్ ఎస్ పార్టీ సిద్ధం

తొలిఅడుగు, జనగామ, ఫిబ్రవరి 10 : జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు క్లస్టర్ ఇంచార్జిలు కౌన్సిలర్ జుకంటి శ్రీశైలం, నీలా యాదగిరి, గుర్రం నాగరాజు మరియు యేనగందుల క్రిష్ణ, దండు ఉపేందర్, అరుణ్, బొల్లం ఉదయ్ లు, బిట్ల శంకర్ ఎర్రగోళ్ళపహాడ్ పెద్ద తండా గ్రామం ల లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలతో సన్నహాక సమావేశాల ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా సమావేశం లో మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త బి ఆర్ ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ లను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలని కోరారు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధించేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.

# కూటమి నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే రోషన్ కుమార్



తొలి అడుగు, జంగారెడ్డిగూడెం ఫిబ్రవరి 10 : పార్టీ పిలుపుని అందుకుని ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి నామినేషన్ పర్వానికి తరలివచ్చిన చింతలపూడి నియోజకవర్గ నాలుగు మండలాల నాయకులకు కార్యకర్తలకు చింతలపూడి శాసనసభ్యులు శృంగా రోషన్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.

కూటమి బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పారా బత్తుల రాజశేఖర్ విజయాన్ని కాంక్షిస్తూ స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున కార్లలో తరలివచ్చిన నాలుగు మండలాల నుండి అశేషంగా కూటమి నాయకులకు కార్యకర్తలకు వంగూరు అడ్డరోడ్డు వద్ద భారీ ర్యాలీగా చేరుకొని మద్దతు తెలిపిన కూటమి న్యాయ సభ్యులందరికీ కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు.

# విద్యుత్ సబ్స్టేషన్లో ఇలాంటి లైన్ ఆపరేటర్ ఉండకూడదని రైతుల ఆరోపణ

తొలి అడుగు, హత్నూర, ఫిబ్రవరి 10 : హత్నూర మండలం హత్నూర విద్యుత్ సబ్స్టేషన్లో పని చేస్తున్న కార్మికులకు ఎలాంటి సేఫ్టీ లేకుండా పని చేస్తున్నారు అనుకోకుండా విద్యుత్ సరఫరా ఎక్కడన్నా తగిలి పొరపాటున ఏదైనా జరిగితే ఎవరు బాధ్యులు లైన్మెన్ సబ్ ఇంజనీర్ ఏఈ సంజీవరావు ఎవరు దీనికి బాధ్యులు ఈ మధ్యకాలంలో అక్కడక్కడ ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయి లైన్మెన్లు రైతులు ఇబ్బందులు పడుతుంటే ఎల్సీ కోసం లైన్మెన్లు స్వయంగా ఇలాంటి లైన్ ఆపరేటర్ ఫోన్ చేస్తే ఒక లైను బంద్ చేసేది కాకుండా వేరే లైను బంద్ చేసి లైన్మెన్ రైతుల ప్రాణాలు తీస్తున్నటువంటి ఇలాంటి లైన్ ఆపరేటర్ సంగ్ర%శీ%, సబ్ స్టేషన్ నుండి తీసివేయండి హత్నూర సబ్ స్టేషన్ లో ఇది పనితీరు ఏఈ వెంబడే వీరిపై చర్యలు తీసుకుని విధుల నుంచి బహిష్కరించాలని రైతులు ఆరోపిస్తున్నారు.

# జోరుగా ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ నామినేషన్ - తరలి వచ్చిన జన సంద్రం

- శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్



తొలి అడుగు, జంగారెడ్డిగూడెం ఫిబ్రవరి 10 : కూటమి బలపరిచిన పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ నామినేషన్ పర్వానికి చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ గారి నేతృత్వంలో 200 పైగా వాహనాలలో వేలాదిమంది కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు మద్దతుగా తరలివచ్చారు. సోమవారం ఏలూరులో నామినేషన్ వెయ్యబోతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ విజయాన్ని కాంక్షిస్తూ స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున కార్లలో తరలివచ్చిన నేతలతో చింతలపూడి ఏలూరు రోడ్డు కిక్కిరిసిపోయింది కిలోమీటర్ల కొద్ది సాగిన కార్ల కాన్వాయ్ ఆకర్షణీయంగా నిలిచింది. నాలుగు మండలాల నుండి అశేషంగా తరలివచ్చిన కోటమి నాయకులు కార్యకర్తలు వంగూరు అడ్డరోడ్డు వద్ద నుండి భారీ ర్యాలీగా బయలుదేరి జిల్లా పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడనుండి ప్రదర్శనంగా వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు నాయకులతో ర్యాలీగా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ ఆదేశాల మేరకు సమాచారాన్ని అందుకని పెద్ద ఎత్తున తరలివచ్చిన క్యాడర్ను ఎమ్మెల్యే రోషన్ కుమార్ అభినందించారు.

# పేద ప్రజలకు సొంత ఇల్లు దక్కించేంతవరకు పోరాడుతాం

**– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ.**

తొలి అడుగు, జంగారెడ్డిగూడెం ఫిబ్రవరి 10 : భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ ) ఏలూరు ఏరియా సమితి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గత 14 రోజులుగా వివిధ డివిజన్లో ఇళ్ల స్థలాల పెంపుదల కోరుతూ నిర్వహించిన ఆర్జీల నమోదు కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులతో కలిసి జిల్లా కలెక్టర్కు ఆర్జీలను అందించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మిలేరు జన్మభూమి పార్క్ వద్ద ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పలూరి హేమ శంకర అధ్యక్షతన సభ నిర్వహించారు.

ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ మాట్లాడుతూ, పేద ప్రజలకు గత ప్రభుత్వం ఇచ్చిన సెంటు భూమి ఇళ్ల స్థలం పేదవాడు నివాసం ఉండడానికి ఏమాత్రం సరిపోదని సిపిఐ పోరాటాలు నిర్వహించి జగన్మోహన్ రెడ్డికి ఎంత చెప్పినా వినలేదని, అందుకే జనం ఎన్నికల్లో జగన్ మాట వినకుండా అధికారం నుండి దింపేశారని దుయ్యబట్టారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వం ఇచ్చిన, సెంటు సెంటున్నర భూమి ఏమాత్రం పేదవాడు ఇల్లు కట్టుకోవడానికి సరిపోదని పేదవాడు ఆత్మగౌరవంతో బతకాలంటే తన కుటుంబంతో ఆ ఇంట్లో జీవించాలని అందుకు తాము అధికారంలోకి వస్తే పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలు మూడు సెంట్లుగా పెంచి చేస్తామని, రాష్ట్ర ప్రజలకు వాగ్దానం చేశారని గుర్తు చేశారు. అందుకే భారత కమ్యూనిస్టు పార్టీ కూటమి ప్రభుత్వం చేపట్టిన విషయాన్ని అమలు చేయమని కోరుతూ పేదవాడికి సొంతిల్లు తప్పించడం కోసం అర్హులైన వారందరి నుండి ఆర్జీలను నమోదు చేయించి ప్రభుత్వానికి అందజేయడం ద్వారా వారి ఎన్నికల చేతుల దాన్ని అమలు చేసేలా పోరాటాలు ఉద్యమాలు చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 32 లక్షల లబ్ధిదారులు కేటాయించామని చెబితే నేడు కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు కొత్తగా ఇచ్చిన జీవన జీవలలో గతంలో ఇల్లు పొందిన లబ్ధిదారులకు ఇప్పుడు రెండు సెంట్లు ఎవరో అని చెప్పడం దారుణమని విమర్శించారు. పేదవాడికి సొంత ఇల్లు దక్కించేంతవరకు సిపిఐ దశల వారి ఉద్యమాలు పోరాటాలు చేస్తుందని అందులో మీరంతా పాల్గొని మీకు ఇల్లు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల దక్కేంతవరకు పోరాడాలని, ఇప్పటివరకు జరిగిన పోరాటాలలో పాల్గొన్న వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, చలో అమరావతి పిలుపు ద్వారా అధిక సంఖ్యలో ఇల్లా లబ్ధిదారులు రాష్ట్ర రాజధాని అమరావతికి తరలి వెళ్లి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఇళ్ల లబ్ధిదారుల ఆవేదన తెలియజేసేలా పోరాటాలు నిర్వహిస్తామని అందులో లబ్ధిదారులు అందరు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం పట్టణ ప్రాంతాల్లో సెంటు ఇళ్ల స్థలం గ్రామీణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలం మంజూరు చేసి అట్టహాసంగా ఇళ్ల స్థలాలు పట్టాలు పంపిణీ చేసి ఇల్లు నిర్మాణం చేయడం మర్చిపోయిందని విమర్శించారు. ప్రస్తుత కోటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో పట్టణ ప్రాంతంలో ప్రజలకు రెండు సెంట్లు గ్రామీణ ప్రాంత ప్రజలకు మూడు సెంట్లు స్థలం ఇస్తాం అని హామీ ఇచ్చి 8 నెలలో కావస్తునందున పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలానే ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు. పేదవాడికి సొంత ఇల్లు ఏర్పాటు చేయడానికి మొట్టమొదటి ఏలూరు ఎంపీగా గెలుపొందిన కమ్యూనిస్టు పార్టీ నాయకుడు కోంద్రు సుబ్బారావు గారు ఆనాడే ఇందిరాగాంధీ గారితో చర్చించి పేద ప్రజలు తరాల తరబడి ఒకే ఇంటిలో జీవిస్తున్నారని వారికి సొంత ఇల్లు ప్రభుత్వం కేటాయించాలని కారణంతో ఆనాడే గ్రామీణ ప్రాంతాలు ఐదు సెంట్లు భూమి ఇల్లు నిర్మించుట నిర్మించుకోవడానికి 500 రూపాయల ప్రభుత్వం నుండి ఇప్పించడానికి సిపిఐ పార్టీ పోరాడిందని గుర్తు చేశారు. ఆనాటి నుండి పేదవాడికి సొంత ఇల్లు ఏర్పాటు చేయడానికి ఈ పే పార్టీ పోరాడుతుందని తెలిపారు. అలానే నిర్మాణం పూర్తయిన టిట్కో ఇళ్లకు సంబంధించి మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు తక్షణమే అందించాలని ఇంకా అనేకమంది ఏలూరు పరిసర ప్రాంతాల్లో ఇల్లు మంజూరు కానీ లబ్దదారులందరికి ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

నీ పేరు రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగాగత రెండు వారాలుగా వ్యవసాయ కార్మిక సంఘం మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలను పెంచి లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేస్తూ అర్జీల నమోదు కార్యక్రమం నిర్వహించారని ఇందులో పాల్గొని తమ అర్జీలు నమోదు చేసుకున్న లబ్ధిదారులందరికి జిల్లా కలెక్టర్ గారి అర్జీలను అందజేసి కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఇళ్ల స్థలాలను లబ్ధిదారులను తక్షణం అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొని ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కోటం ప్రభుత్వం సొంత ఇల్లు లేక ఇబ్బంది






పడుతున్న పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి తక్షణమే ఇంటిని నిర్మించుకోవడానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.

సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మండల కృష్ణ చైతన్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పేద ప్రజలకు నివాస స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న అర్జీల నమోదు కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. పట్ల ప్రాంతాలు రెండు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వం పట్టణ ప్రాంతాల సెంటు గ్రామీణ ప్రాంతాల్లో సెంటర్ నరస్థానం ఇచ్చామని గొప్పలు చెప్పారు కానీ, ఆ నిరీక్షణ స్థలాలు నివాసయోగ్యాలుగా లేవని ఆరోపించారు. ఒక రాజకీయ నాయకుడు ఆర్థిక పరిస్థితి కలిగిన వ్యక్తులు బాత్రూం కూడా ఒక సెంటు స్థలం కలిగి ఉందని అద్దాలు చేశారు

నలుగురు కుటుంబ సభ్యులు కలిగిన పేదవారి జీవించడానికి వారికి ఉన్న కోడి మేక గేద లాంటి పశు పశులు కనీసం గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలం ఇవ్వాలని పట్టణ ప్రాంతాల్లో కనీసం రెండు సెంట్లు ఇంటి స్థలం లేకపోతే వారి జీవించడానికి ఆ ఇల్లు నివాసయోగంగా ఉండాలని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ఇసుక ఇనుము వంటి నిర్మాణ సామాగ్రి కొనుగోలుకు ఇల్లు కట్టుటకు తాపీ పనివార్లకు జరిగిన రేట్లకు అనుగుణంగా కనీసం ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని కోరారు. పెరిగి పోతున్న ఇంటి అద్దెలను చెల్లించలేని స్థితిలో ఉన్న పేదవారికి తక్షణమే సొంత ఇంటిని మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అనంతరం ఏలూరు ఆర్డీవో గారికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ లబ్ధిదారుల నుండి సేకరించిన అర్జీలు అందించారు.

ఈ కార్యక్రమంలో ఏరియా ఏలూరు సహాయ కార్యదర్శి గొర్రెల వరప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొండేటి బై బేబీ, జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల లక్ష్మి, ఇందిరా, రావూరి విజయ, బండ్ల కనక దుర్గారావు, నాకు అచ్యుత్, జుజ్జవరపు సురేంద్ర, లక్క పాము చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రూ.86 వేలు దాటిన బంగారం ధర..

తొలిఅడుగు డెస్క్ : బడ్జెట్‌కు ముందు బంగారం, వెండి ధరలు వేగంగా పెరుగుతున్నాయి. ఇన్వెస్టర్లు, సాధారణ కొనుగోలుదారుల నుంచి డిమాండ్ పెరగడంతో బంగారం ధరలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా అంతర్జాతీయ మార్కెట్‌లో అస్థిరత మరియు అమెరికన్ విధానాల కారణంగా, ప్రజలు సురక్షితమైన పెట్టుబడిగా బంగారం కొనుగోలును. ప్రతి రోజు బంగారం ధరల్లో మార్పులు చోటు చేసుకుంటాయి. ఒక రోజు తగ్గితే మరో రోజు పెరుగుతుంటుంది. తాజాగా ఫిబ్రవరి 10వ తేదీన దేశీయంగా బంగారం ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,440 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.86,660 వద్ద ఉంది. ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు..లేదా స్థిరంగా కొనసాగవచ్చు. ఆయా ప్రాంతాలను బట్టి బంగారం ధరల్లో తేడా ఉండవచ్చని గుర్తించుకోండి. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,590 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.86,810 వద్ద ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,440 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.86,660 వద్ద ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,440 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.86,660 వద్ద ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,440 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.86,660 వద్ద ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,440 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.86,660 వద్ద ఉంది. బడ్జెట్‌కు ముందు బంగారం, వెండి ధరలు వేగంగా పెరుగుతున్నాయి. ఇన్వెస్టర్లు, సాధారణ కొనుగోలుదారుల నుంచి డిమాండ్ పెరగడంతో బంగారం ధరలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా అంతర్జాతీయ మార్కెట్‌లో అస్థిరత మరియు అమెరికన్ విధానాల కారణంగా, ప్రజలు సురక్షితమైన పెట్టుబడిగా బంగారం కొనుగోలును పెంచుతున్నారు. దీని కారణంగా దాని ధర నిరంతరం పెరుగుతోంది. వడ్డీరేట్లను తగ్గించడంతోపాటు ప్రపంచ మార్కెట్‌లో అనిశ్చితి కొనసాగితే బంగారం, వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, వివాహాలు మరియు పండుగ సీజన్లలో వారి డిమాండ్ ఎక్కువగా ఉండవచ్చు, దీని కారణంగా ధరలు అధిక స్థాయిలో ఉండవచ్చు.



భారతదేశంలో బంగారం ధర వేర్వేరు నగరాల్లో మారుతూ ఉంటుంది. ఎందుకంటే దేశంలో బంగారం కోసం ఒకే రేటు ఇంకా నిర్ణయించలేదు. ఆయా ప్రాంతాల ట్యాక్స్‌ను బట్టి మార్పులు ఉంటాయని గుర్తించుకోండి. వివిధ రాష్ట్రాలు, నగరాల స్థానిక పన్నులు, ఆభరణాల తయారీ ఛార్జీలు కాకుండా, మరికొన్ని అంశాలు కూడా బంగారం ధరను ప్రభావితం చేస్తాయి. సాధారణంగా దక్షిణాది నగరమైన చెన్నైలో బంగారం ధరలు వేగంగా పెరుగుతాయి లేదా తగ్గుతాయి.

# సంపాదకీయం

ఎన్నాళ్లో ఊరించిన విజయం

భారతీయ జనతా పార్టీ 27 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణకు ఎట్టకేలకు ఫలితం దక్కింది. 2015లో 3 సీట్లు, 2020లో 8 సీట్లు సాధించి, కేవలం సింగిల్ డిజిట్‌కే పరిమితమైన ఆ పార్టీ నేడు అప్రతిహతమైన విజయంతో ఢిల్లీ అసెంబ్లీలో అడుగుపెట్టబోతున్నది. ఢిల్లీ ముఖ్యమంత్రి పీఠం అధిరోహించబోతున్నది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కేవలం 6.6 % ఓట్లతో కనీసం ఖాతా కూడా తెరవకుండా ఘోర వైఫల్యం చెందడం 'ఇండియా' కూటమి అనైక్యతకు పరాకాష్ఠ. ఆమ్‌ఆద్మీ పార్టీ వలన పలు రాష్ట్రాల్లో ఇప్పటికే కాంగ్రెస్ దెబ్బతిన్న మాట సత్యదూరం కాదు. వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఓట్లు చీల్చడంలో ఆప్ ప్రధానపాత్ర పోషించింది. ఇప్పుడు ఆప్ స్వీయ తప్పిదాలతో కాంగ్రెస్‌ను, 'ఇండియా' కూటమిని కాదనుకుని ఢిల్లీ పీఠాన్ని బిజెపికు ధారాదత్తం చేసింది.కేజ్రీవాల్ ఏకపక్ష ధోరణి ప్రతిపక్షాల ఐక్యతా రాగంలో అపశ్రుతులను పలికించింది. రాజకీయమనే పరమపద సోపాన పటంలో విజేతలెవరో, పరాజితులెవరో తేల్చేది ఓటర్లే అయినా రాజకీయ వ్యూహాలు, అవకాశవాదం, తిమ్మినిబమ్మిని చేయగల నేర్పరితనం, ప్రజలను తికమకపెట్టే ప్రచారం, సోషల్ మీడియా ప్రభావం వర్తమాన రాజకీయాలను శాసిస్తున్నాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కూడా ఇందుకు విరుద్ధంగా లేవన్న నిజం గ్రహించాలి. మెజారిటీ సర్వేలు బిజెపికు అనుకూలంగానే ఫలితాలొస్తాయని ప్రకటించాయి. పలువురు రాజకీయ విశ్లేషకులూ ఈ పర్యాయం ఢిల్లీ పీఠం బిజెపికే దక్కుతుందని స్పష్టం చేయడం జరిగింది. ఊహించిన విధంగానే సుదీర్ఘ విరామం తర్వాత ఢిల్లీలో బిజెపి విజయకేతనం ఎగరేసింది. ఢిల్లీ రాజకీయ ముఖచిత్రంలో కాషాయ వర్ణం దేదీప్యమానంగా వెలుగొందింది. పోస్టల్ బ్యాలెట్‌లో కూడా బిజెపి ఆధిక్యత ప్రదర్శించడం ఉద్యోగస్థుల్లో ఆప్ పట్ల పెరిగిన వ్యతిరేకతకు నిదర్శనం. 70 స్థానాలు గల ఢిల్లీ శాసనసభలో 2015లో 67 సీట్లతో, 2020 లో 62 సీట్లతో ఆమ్‌ఆద్మీ పార్టీ ఘన విజయం సాధించి, అరవింద్ కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా పనిచేస్తూ, ప్రత్యక్షంగా మోడీతో తలపడుతూ, రాజకీయ యుద్ధంలో పోరాడారు. లిక్కర్ కుంభకోణంలో అరెస్టయి, తీహార్ జైలు కెళ్ళిన కేజ్రీవాల్ జైలునుంచే పరిపాలన సాగించి చరిత్ర సృష్టించారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన ఆతిశీకు ముఖ్యమంత్రి పీఠం అప్పగించారు. ఎన్నికల్లో విజయం సాధించి, తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాలన్న కేజ్రీవాల్ ఆశలు అడియాసలైనాయి. మోడీ, కేజ్రీవాల్ మధ్య జరిగిన ఎన్నికల యుద్ధంలో కేజ్రీవాల్‌ను ఓడి గెలిచిన రాజకీయ యోధుడిగానే పరిగణించాలి. అయినా ఈ వైఫల్యంలో కేజ్రీవాల్‌కు సింహభాగముందనే చెప్పాలి. కేవలం 100 కోట్ల అవినీతి పెద్ద విషయంకాదని ప్రజలు అనుకోలేదు. 2013 సంవత్సరంలో కేవలం 28 సీట్లు గెలుపొంది, కాంగ్రెస్ మద్దతుతో ఢిల్లీ ముఖ్యమంత్రిగా అధికార పగ్గాలు చేపట్టిన అరవింద్ కేజ్రీవాల్ కేవలం కొద్దిరోజుల వ్యవధిలోనే కాంగ్రెస్‌తో విభేదించి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి 2015, 2020 సంవత్సరాల్లో ఆప్ ఘన విజయంతో ఢిల్లీ ముఖ్య మంత్రిగా మరలా బాధ్యతలు చేపట్టి, దేశంలోని పలు రాష్ట్రాల్లో ఆప్ ను విస్తరించడానికి కృషి చేశారు. ప్రధాని మోడీతో రాజకీయంగా తలపడి ప్రస్తుత ఎన్నికల్లో ఆప్‌ను అపజయ తీరానికి చేర్చారు. ఈ ఎన్నికల్లో సానుభూతితో గెలిచి నాలుగోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయాలనుకున్న ఆప్ ఆశలు ఫలించలేదు. బిజెపి 48 శాతం ఓట్లతో, ఆప్ 43 శాతం ఓట్లతో హోరాహోరీగా తలపడ్డాయి. ఆప్ అమలు చేసిన ఉచిత పథకాలకు దీటుగా బిజెపి కూడా ఎడాపెడా ఢిల్లీ ప్రజలకు వాగ్దానాలు చేసింది. కాషాయ పార్టీ కలల సాకారంలో ఫ్రీ బీస్ కూడా ప్రధాన పాత్ర వహించి ఉండవచ్చు. ఈ ఎన్నికల్లో కేజ్రీవాల్, మనీష్ సిసోడియాలు పోటీ చేసిన స్థానాల్లో ఓటమి చెందడం ఆప్ పట్ల ఢిల్లీ ప్రజలకున్న ఆగ్రహాన్ని సూచిస్తున్నది. ఏదిఏమైనప్పటికీ ఎవరు గెలిచినా, ఢిల్లీని ప్రశాంతంగా, రాజకీయ గందరగోళం లేకుండా పాలించాలి. సుపరిపాలనతో ఢిల్లీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోవాలి. కాలుష్యంతో కకావికలమవుతున్న హస్తిన ప్రజలను కాపాడాలి. ఢిల్లీ కాలుష్యానికి కారణభూతమవుతున్న వ్యవసాయ వ్యర్థాల విషయంలో తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, ఢిల్లీని కాలుష్య రహితంగా తీర్చిదిద్దాలి.

## ముంచేస్తోన్న డిజిటల్ స్టార్స్ ఫ్యాషన్ బ్రాండ్స్‌లోనే ఎక్కువ మోసాలు



తొలిఅడుగు : డిజిటల్ స్టార్లుగా చెప్పుకుంటున్న ఇన్‌ఫ్లుయెన్సర్లు వినియోగదారులను భారీగా తప్పుదోవ పట్టిస్తున్నారు. వాస్తవ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎఎస్‌సిఐ) వెల్లడించింది. మూడింట రెండొంతుల మంది లేదా 69 శాతం మంది నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడుతూ.. వినియోగదారులను ముంచేస్తోన్నారని ఆందోళన వ్యక్తం చేసింది. 'ఫోర్బ్స్ ఇండియా టాప్ 100 డిజిటల్ స్టార్స్ 2024' జాబితాలో పేర్కొన్న ఇన్‌ఫ్లుయెన్సర్ల తీరును పరిశీలించి ఎఎస్‌సిఐ ఓ రిపోర్ట్‌ను రూపొందించింది. 2024 సెప్టెంబర్ నుంచి నవంబర్ మధ్యకాలంలో వారు ఇన్‌స్టాగ్రాం, యూట్యూబ్‌లో ప్రమోట్ చేసిన పోస్టులను పరిశీలించింది. ఈ టాప్ ఇన్‌ఫ్లుయెన్సర్స్‌ను దాదాపు 11 కోట్ల మంది అనుసరిస్తున్నారు. ఎఎస్‌సిఐ రిపోర్ట్ ప్రకారం.. సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సిసిపిఎ) నిబంధనల ప్రకారం.. ఉత్పత్తులు, బ్రాండ్ ప్రమోషన్ సమయంలో కీలక వివరాలను వినియోగదారులకు వెల్లడించడంలో 69 శాతం మంది విఫలమవుతున్నారు. 100 పోస్టుల్లో 29 మాత్రమే తగినన్ని వివరణలతో కూడినవి ఉంటున్నాయి. 69 కేసుల్లోనూ ఉల్లంఘనలు నిరూపించబడ్డాయి. ముఖ్యంగా ఫ్యాషన్, లైఫ్‌స్టయిల్, టెలికం ఉత్పత్తులు, పర్సనల్ కేర్ విభాగాల్లో 62 శాతం మంది ఇన్‌ఫ్లుయెన్సర్లు తప్పుదోవ పట్టించే పోస్టులు పెడుతున్నారు. ఇన్‌ఫ్లుయెన్సర్ల ప్రకటనల్లో పారదర్శకత లోపించడం, నిబంధనలను యధేచ్ఛగా ఉల్లంఘిస్తుండటం ఆందోళనకరమైన విషయమని ఎఎస్‌సిఐ రిపోర్ట్‌లో పేర్కొంది. నియంత్రణ సంస్థల చర్యలకు గురికాకుండా ప్రకటనకర్తలు, ఏజెన్సీలు, ఇన్‌ఫ్లుయెన్సర్లు సమష్టిగా నిబంధనలకు అనుగుణంగా పని చేయడంపై దృష్టి పెట్టాలని ఎఎస్‌సిఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్, సెక్రటరీ జనరల్ మనీషా కపూర్ పేర్కొన్నారు. టాప్ ఇన్‌ఫ్లుయెన్సర్లు కూడా నిబంధనలు, పారదర్శకతకు కట్టుబడిలేకపోవడం నిరాశకు గురి చేస్తోందన్నారు.

## రూపాయి మార్పులపై ఆందోళన లేదు




తొలిఅడుగు : రూపాయి విలువ రోజువారి మార్పులపై రిజర్వ్ బ్యాంక్ పెద్దగా ఆందోళన చెందదని ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. శనివారం ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అనంతరం మల్హోత్రా మీడియాతో మాట్లాడారు. డాలరుతో రూపాయి విలువను మార్కెట్ శక్తులు నిర్ణయిస్తాయన్నారు. దీర్ఘకాల, మధ్యస్థ కాలంలో రూపాయి విలువ మార్పుపైనే రిజర్వు బ్యాంక్ దృష్టి కేంద్రీకరిస్తుందన్నారు. రూపాయి విలువ స్థాయిని గానీ, ఒక బ్యాండ్‌ను గానీ ఆర్‌బిఐ చూడబోదన్నారు. ఎప్పుడైన భారీ స్థాయిలో ఒడుదొడుకులు ఎదుర్కొంటే మాత్రమే సెంట్రల్ బ్యాంక్ జోక్యం చేసుకుంటామన్నారు. రోజువారీ విలువ తగ్గడం, పెరగడం గురించి పట్టించుకోబోమని స్పష్టం చేశారు. రూపాయి విలువ 5 శాతం పతనమైతే దేశీయంగా ద్రవ్యోల్బణం 30-35 బేసిస్ పాయింట్ల మేర పెరుగుతుందని గవర్నర్ తెలిపారు. అంతర్జాతీయ పరిణామాల వల్లే రూపాయి విలువ తగ్గుతోందన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలపై చేస్తున్న ప్రకటనలు రూపాయిని ఒత్తిడికి గురి చేస్తోన్నాయన్నారు. దీనికి త్వరలోనే పరిష్కారం లభించొచ్చన్నారు.

## అత్యంత శక్తివంతమైన హైడ్రోజన్ రైలు




తొలిఅడుగు : మన భారత రైల్వేలో సరికొత్త ట్రైన్స్ అందుబాటులోకి వస్తున్నాయి. అత్యంత శక్తివంతమైన రైళ్లను పట్టాలపై ప్రవేశపెడుతోంది కేంద్రం. ప్రయాణికులకు మెరుగైన ప్రయాణాన్ని అందించేందుకు ఎన్నో రైళ్లను తీసుకురాగా, ఇప్పుడు హైడ్రోజన్ రైలును అందుబాటులోకి తేనుంది. హైడ్రోజన్ రైలు పూర్తిగా కాలుష్య రహిత రవాణా వాహనం. ప్రపంచంలోనే అత్యంత పొడవైన, శక్తివంతమైన హైడ్రోజన్ రైలును ప్రారంభించేందుకు భారత రైల్వేలు సన్నాహాలు చేస్తున్నాయి. ఈ రైళ్లను చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో తయారు చేస్తున్నారు. త్వరలో ట్రయల్ ఆపరేషన్‌లో ఉంచనున్నారు. కేంద్ర రైల్వే మంత్రి డా. అశ్విని వైష్ణవ్ వారాంతంలో రాజ్యసభకు లిఖితపూర్వకంగా దీని గురించి సమాచారాన్ని పంచుకున్నారు. హైడ్రోజన్ రైలు పూర్తిగా కాలుష్య రహిత రవాణా వాహనం. ఈ రైలు ఇంజిన్‌ను భారత రైల్వేల పరిశోధన రూపకల్పన, ప్రమాణాల సంస్థ పూర్తిగా దేశీయంగా నిర్మించింది. భారతదేశపు మొట్టమొదటి హైడ్రోజన్ రైలును జింద్, సోనెపట్ సెక్షన్‌లోని 89 కి.మీ మార్గంలో పరీక్షించనున్నారు. జర్మనీ, చైనా, ఫ్రాన్స్, బ్రిటన్ తర్వాత హైడ్రోజన్ రైలును అభివృద్ధి చేసిన ఏకైక దేశం భారతదేశం. అయితే, పైన పేర్కొన్న దేశాలలోని హైడ్రోజన్ రైళ్లు 500 నుండి 600 హార్స్‌పవర్ సామర్థ్యాన్ని మాత్రమే కలిగి ఉంటాయి. భారతదేశ హైడ్రోజన్ రైలు సామర్థ్యం 1,200 %ా%. ఇది ప్రపంచంలోనే అతి పొడవైన హైడ్రోజన్ రైలు అని చెబుతారు. హైడ్రోజన్ రైళ్లలో ఇంధన కణాలు అమర్చబడి ఉంటాయి. ఇక్కడ, హైడ్రోజన్, ఆక్సిజన్ రెండూ కలిసినప్పుడు విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఈ విద్యుత్తు మోటారుకు శక్తినిచ్చి రైలును కదిలిస్తుంది. ఈ ప్రక్రియలో కాలుష్యం బయటకు రాదు. నీరు ఒక ఉప ఉత్పత్తి. డీజిల్‌తో నడిచే రైలుతో పోలిస్తే దీని శబ్ద కాలుష్యం కూడా తక్కువ. అందువలన హైడ్రోజన్ రైలు దృష్టిని ఆకర్షిస్తుంది. ఇంధనం నింపడానికి ఎక్కువ సమయం పట్టదు. 20 నిమిషాల్లో ఇంధనం నింపుకుంటే 18 గంటలు ప్రయాణిస్తుందని నిపుణులు చెబుతున్నారు.



# స్మార్ట్ ఫోన్ భూతం వదిలేలా.. స్కూల్ పిల్లలపై కొత్త ప్రయోగం



**తొలిఅడుగు, ఆరోగ్యం :** మీ పిల్లలు ఫోన్ పట్టుకుని వదలడం లేదా?.. అన్నం తినాలన్నా.. చెప్పిన మాట వినాలన్నా స్మార్ట్ ఫోన్ చూపిస్తేగానీ పని జరగడం లేదా? ఇది మీ ఒక్కరి సమస్యే కాదు.. దాదాపు సగం మంది తల్లిదండ్రులకి ఇది పెను సవాలుగా మారింది. ఈ ఫోన్ మహమ్మారి నుంచి పసి ప్రాయాలను కాపాడేందుకు పశ్చిమ బెంగాల్ వినూత్న ప్రయోగం చేపట్టింది. ఇలాంటి పిల్లలందరినీ అడవుల బాట పట్టిస్తోంది. కాసేపు రీల్స్.. మరికాసేపు వీడియో గేమ్స్ పొద్దు గడుస్తున్నా, అర్ధరాత్రి కావొస్తున్నా ఇప్పుడున్న పిల్లలది ఇదే తంతు. ఫోన్ లాక్కుంటే ఇక వారిని కంట్రోల్ చేయలేం. ఇలాంటి పరిస్థితులు ముప్పుగా పరిణమిస్తున్న సమయంలో వెస్ట్ బెంగాల్ తీసుకున్న ఓ నిర్ణయం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. పిల్లలను మార్చేందుకు చేపట్టిన ఈ ప్రాజెక్ట్ పేరు జంగిల్ లైబ్రరీ.

సోషల్ మీడియాలో ట్రెండింగ్.. మీరిప్పటి వరకు జంగిల్ సఫారీల గురించి విని ఉంటారు. ఇదేంటి కొత్తగా అనుకుంటున్నారా? ఆ రాష్ట్రంలోని కూచ్ బిహార్ అడవుల్లో పిల్లల కోసం ప్రత్యేకంగా లైబ్రరీలను ఏర్పాటు చేశారు. స్కూల్ లో చదువుకునే విద్యార్థులు పుస్తకాలతో కుస్తీ మానేసి మూడు రోజుల పాటు ఈ అరణ్య ప్రాంతాల్లో పాఠాలు వింటారు. పక్షుల కిలకిలారావాల మధ్య ఉంటూ నును వెచ్చని సూర్యోదయాన్ని, ప్రకృతిని ఆస్వాదిస్తారు. అడవి మధ్యలో ఏర్పాటు చేసిన ఈ లైబ్రరీలో పిల్లలకు నచ్చే రకరకాల పుస్తకాలను ఉంచుతారు. వారికి పుస్తక పఠనం అలవడేలా చేస్తారు. వీరి ప్రయత్నాన్ని ఎంతో మంది ప్రశంసిస్తున్నారు. ఇలా నెలలో మూడు రోజుల పాటు పిల్లలను ఈ జంగిల్ లైబ్రరీకి తీసుకువెళ్తారు. ఇలా మెల్లగా వారి ఫోన్ అడిక్షన్ తగ్గించి ఇతర అంశాలపైకి వారి ఆసక్తిని మళ్లిస్తారు. ప్రస్తుతం ఈ జంగిల్ లైబ్రరీ పేరు ట్రెండింగ్ గా మారింది.

తెలివితేటలు తేడాగా.. అదే పనిగా ఫోన్ చూస్తూ పెరుగుతున్న నేటితరం చిన్నారుల్లో సోషలైజేషన్ పూర్తిగా దెబ్బతింటోంది. దీని వల్ల పిల్లలు అన్ని విషయాల్లోనూ వెనకబడిపోతున్నారు. ఏకాగ్రత లోపిస్తోంది. దీర్ఘకాలం ఇదే కొనసాగితే వారు రేడియేషన్ ప్రభావానికి లోనయ్యే ప్రమాదం ఉంది. పిల్లల్లో గందరగోళం, ఆలోచన శక్తి తగ్గిపోవడం, మాటలు లేటుగా రావడం, తెలివితేటలు మందగించడం వంటివి కనిపిస్తున్నాయి. ఇక టీనేజీకొచ్చేసరికి వారు డిప్రెషన్ లోకి వెళుతున్నారని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అందుకే ఇకనైనా పిల్లల చేతికి ఫోన్లు ఇవ్వడం మానుకోవాలని తల్లిదండ్రులకు సూచిస్తున్నారు.

# వేగంగా వ్యాప్తి చెందుతున్న రెండు క్యాన్సర్లు..



**తొలిఅడుగు, ఆరోగ్యం :** ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం మరణాలకు క్యాన్సర్ కూడా ఒక ప్రధాన కారణం. క్యాన్సర్ ప్రధానంగా యువత, మహిళలను లక్ష్యంగా చేసుకుంటోంది. అయితే, ఇటీవలి డేటా ప్రకారం.. రెండు రకాల క్యాన్సర్లు మహిళల్లో వేగంగా వ్యాప్తి చెంది మరణానికి కారణమవుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం మరణాలకు క్యాన్సర్ కూడా ఒక ప్రధాన కారణం. నేడు ప్రపంచం మొత్తం దాని గుప్పిట్లో ఉంది. కొత్త క్యాన్సర్ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. భారతదేశం కూడా ఈ ప్రమాదకరమైన వ్యాధికి అతీతంగా లేదు. ఇది వేగంగా వ్యాపిస్తోంది. మనం డేటాను పరిశీలిస్తే.. 2019 లో భారతదేశంలో దాదాపు 12 లక్షల కొత్త క్యాన్సర్ కేసులు నమోదయ్యాయి. ఈ సంవత్సరం 9.3 లక్షల మరణాలు సంభవించాయి. ఇది ఆసియాలో రెండవ స్థానంలో ఉంది. క్యాన్సర్ ప్రధానంగా యువత, మహిళలను లక్ష్యంగా చేసుకుంటోంది. అయితే, ఇటీవలి డేటా ప్రకారం.. రెండు రకాల క్యాన్సర్లు మహిళల్లో వేగంగా వ్యాప్తి చెంది మరణానికి కారణమవుతున్నాయి. లోక్‌సభలో అడిగిన ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి జెపి నడ్డా సమాధానంగా నేషనల్ నాన్ కమ్యూనికబుల్ డిసీజ్ (ఎన్‌సిడి) పోర్టల్‌ను ఉటంకిస్తూ, దేశంలో రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ కేసులు వేగంగా పెరుగుతున్నాయని, పెద్ద సంఖ్యలో మహిళలు దీనికి బలైపోతున్నారని అన్నారు. ఈ రెండు రకాల క్యాన్సర్లకు ఇప్పటివరకు 23 కోట్లకు పైగా పరీక్షలు జరిగాయని ఆయన అన్నారు. దేశంలో 14 కోట్లకు పైగా మహిళలకు రొమ్ము క్యాన్సర్ పరీక్షలు నిర్వహించామని కేంద్ర ఆరోగ్య మంత్రి జె.పి. నడ్డా తెలిపారు. ఈ కాలంలో 57,184 మంది మహిళల్లో రొమ్ము క్యాన్సర్ గుర్తించారు. వారిలో 50,612 మంది మహిళలు చికిత్స పొందుతున్నారు. దీనితో పాటు, మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ ప్రమాదం కూడా వేగంగా పెరుగుతోంది. దేశంలో 9 కోట్లకు పైగా మహిళలకు గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించామని కేంద్ర మంత్రి నడ్డా తెలిపారు. ఈ వ్యాధి 96,747 మంది మహిళల్లో గుర్తించారు. దీని కింద 86,196 మంది మహిళలు చికిత్స పొందుతున్నారు.

# బంగాళాదుంపలు తింటే ఏమవుతుంది?



**తొలిఅడుగు, ఆరోగ్యం :** దయాబెటిస్ రోగులు బంగాళాదుంపలు తినాలా.. వద్దా..? అని అయోమయంలో ఉంటారు.. ఎందుకంటే బంగాళాదుంపలు కార్బోహైడ్రేట్లతో నిండి ఉంటాయి. దీనివల్ల చక్కెర స్థాయిలు వేగంగా పెరిగే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో, చక్కెర రోగులు బంగాళాదుంపలు తినడం పూర్తిగా మానేయాలా..? లేక ఎలా తినాలి.. నిపుణులు ఏం చెబుతున్నారు. ప్రస్తుత కాలంలో దయాబెటిస్ కేసులు భారీగా పెరుగుతున్నాయి.. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ మధుమేహం బారిన పడుతున్నారు.. అయితే.. మధుమేహ వ్యాధిగ్రస్తులు స్వీట్లు తినకూడదు. అయితే.. బంగాళాదుంపలు చక్కెరను పెంచుతాయి కాబట్టి వాటిని తినకూడదని తరచుగా చెబుతుంటారు.. కానీ బంగాళాదుంపలు తినకూడదనేది నిజమేనా? బంగాళాదుంపలు తినడం వల్ల దయాబెటిస్ రోగుల సమస్యలు పెరుగుతాయా? తరచూ ఎదురయ్యే ఇలాంటి ప్రశ్నలు దయాబెటిస్ రోగులను అయోమయంలో పడేలా చేస్తాయి.. అటువంటి పరిస్థితిలో, షుగర్ రోగులు బంగాళాదుంపలు తినడం వల్ల నిజంగా సమస్య ఎదురవుతుందా..? ఆరోగ్యం ప్రమాదంలో పడుతుందా..? లేదా అది కేవలం పుకారు మాత్రమేనా ..? డైటీషియన్ల ప్రకారం.. పరిమిత పరిమాణంలో బంగాళాదుంపలు తినడం వల్ల ఎటువంటి సమస్య ఉండదు.. కానీ వాటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల దయాబెటిస్ రోగుల సమస్యలు పెరుగుతాయి. దయాబెటిస్ ఉన్న రోగులు బంగాళాదుంపలను ఎలా, ఎంత తినాలి.. దయాబెటిస్ నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు పరిశీలిద్దాం. ఢిల్లీకి చెందిన డైటీషియన్ పరమ్‌జీత్ కౌర్ మాట్లాడుతూ.. బంగాళాదుంపలలో అధిక మొత్తంలో కార్బోహైడ్రేట్లు ఉంటాయని, అందుకే అవి త్వరగా జీర్ణమై చక్కెరగా మారుతాయని చెప్పారు. అందుకే దయాబెటిక్ రోగులు దీనిని తినేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి.. కానీ దీనిని పూర్తిగా నివారించాలని దీని అర్థం కాదు. సరైన పద్ధతిలో తింటే అది ఎటువంటి హాని కలిగించదు. ఉడికించిన లేదా కాల్చిన బంగాళాదుంపలు తినండి– వేయించిన బంగాళాదుంపలు లేదా ఫ్రెంచ్ ఫ్రైస్ తినడం మానుకోండి. ఎందుకంటే ఇందులో చాలా నూనె ఉంటుంది.. ఇది చక్కెరను నియంత్రించడం కష్టతరం చేస్తుంది. కాబట్టి, మీరు ఉడికించిన లేదా కాల్చిన బంగాళాదుంపలకు ప్రాధాన్యత ఇవ్వండి. ఫైబర్ పదార్థాలతో కలిపి తినండి– బంగాళాదుంపలను పప్పుధాన్యాలు, పచ్చి కూరగాయలు లేదా ఊక బ్రెడ్ లాంటి ఫైబర్ తో కూడిన పదార్థాలతో కలిపి తింటే, అది చక్కెర స్థాయిని వేగంగా పెంచదు.

# రోజ్ వాటర్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు..

**తొలిఅడుగు, ఆరోగ్యం :** రోజ్ వాటర్‌లో ఎన్నో ఔషధ గుణాలు నిండివున్నాయి.. అందుకే దీనిని ఎక్కువగా చర్మ సంరక్షణకు ఉపయోగిస్తారు. కానీ, మీకు తెలుసా.. ఈ రోజ్ వాటర్ తాగితే కూడా అనేక అనారోగ్య సమస్యలు తగ్గిపోతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇవి ఎన్నో అనారోగ్య సమస్యలను తగ్గించడానికి సహాయపడతాయి. రోజు మనం రోజ్ వాటర్ తాగితే, శరీరానికి ఎలాంటి ప్రయోజనాలు లభిస్తాయో వివరంగా తెలుసుకుందాం. రోజ్ వాటర్‌లో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ డి, విటమిన్ ఇ, విటమిన్ బి3, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కలిగి ఉన్నాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం,రోజూ తగిన మోతాదులో రోజ్ వాటర్ తాగితే, అది మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ప్రతిరోజూ రోజ్ వాటర్ తాగడం వల్ల కడుపు జీర్ణక్రియ పరిపూర్ణ స్థితిలో ఉంటుందని అనేక పరిశోధనల్లో తేలింది. గొంతు నొప్పి ఉన్నవారు రోజ్ వాటర్‌ను తమ ఆహారంలో చేర్చుకోవటం వల్ల సమస్య త్వరగా నయమవుతుంది. ఎందుకంటే ఇందులో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. రక్తపోటును నియంత్రణలో ఉంచడానికి రోజ్ వాటర్ ఉత్తమ ఎంపిక. శీతాకాలంలో మన రోగనిరోధక శక్తి తరచుగా బలహీనపడుతుంది. మీరు కూడా మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేసుకోవాలనుకుంటే, ఖచ్చితంగా రోజ్ వాటర్ తాగాలని చెబుతున్నారు. రోజ్ వాటర్ లో శక్తివంతమైన క్రిమినాశక లక్షణాలు ఉంటాయి. ఇవి ఇన్ఫెక్షన్ల నుంచి మనల్ని రక్షిస్తాయి. అలాగే ఇన్ఫెక్షన్లను తొందరగా తగ్గిస్తాయి. అందుకే రోజ్ వాటర్ ను తరచుగా వివిధ సహజ, ఔషధ చికిత్సలలో ఉపయోగిస్తారు. కండ్లకలకు తగ్గించడానికి వాడే కంటి చుక్కలలో రోజ్ వాటర్ ను ఉపయోగిస్తారని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రోజ్ వాటర్ లో ఉండే క్రిమినాశక, అనాల్జేసిక్ లక్షణాలు కంటి వ్యాధులను నయం చేస్తుంది. గులాబీ రేకులు, గులాబీ నూనెలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కణాలు దెబ్బతినకుండా కాపాడతాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు సంభావ్య లిపిడ్ పెరాక్సిడేషన్ నిరోధక ప్రభావాలను కలిగి ఉంటాయని పరిశోధకులు చెబుతున్నారు. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.



తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# లెక్కల మాస్టర్ 'లెక్క' తప్పు



తొలిఅడుగు, సినిమా : అల్లు అర్జున్‌ను ఏకంగా సీనియర్ నటుడు ఎస్వి రంగారావుతో డైరెక్టర్ సుకుమార్ పోల్చడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అల్లు అర్జున్ - సుకుమార్ కలయికలో తెరకెక్కిన పుష్ప 2 భారీ విజయం సాధించిన నేపథ్యంలో శనివారం సక్సెస్ మీట్ ను ఏర్పాటు చేసారు. గతంలో జరిగిన తప్పిదాలను దృష్టిలో ఉంచుకొని , ఈసారి ఎలాంటి హడావిడి , ఆర్భాటాలు చేయకుండా చాల సింపుల్ గా , రహస్యంగా ఈవెంట్ జరిపారు. కాగా ఈవెంట్ లో సుకుమార్ మాట్లాడుతూ.. అల్లు అర్జున్ ను ఏకంగా రంగారావుతో పోల్చడం పై చాలామంది విమర్శలు చేస్తున్నారు. భారతీయ చలన చిత్ర రంగంలోనే ఎస్వీఆర్‌ని కొట్టే ఆర్టిస్టు ఇప్పటి వరకూ పుట్టడు.. పుట్టబోడు. అలాంటి ఎస్వీఆర్ తో బన్నీని పోల్చడం ఏమాత్రం బాగాలేదు. ఒకవేళ అభిమానులు సుకుమార్ దగ్గర ఈ విషయాన్ని సరిగ్గా చెప్పినట్టే ప్రస్తావించి, తమ అభిమానాన్ని చాటుకొని ఉండొచ్చు. కానీ.. దాన్ని సుకుమార్ మనసులోనే దాచుకోవాల్సింది. ఎందుకంటే సుకుమార్ లాజిక్కుల్లో దిట్ట. ఎస్వీఆర్ బన్నీ.. పోలిక లేదు కదా.. అని మనసులోనే అనుకొని, దాన్ని అక్కడే నిక్షిప్తం చేయాల్సింది. దాన్ని అందరి ముందూ బయట పెట్టాడు. అప్పటికప్పుడు ఈ పోలిక వేదిక ముందున్నవాళ్లనీ, ముఖ్యంగా అల్లు అర్జున్‌నీ, ఆయన అభిమానుల్ని సంతోషపరిచి ఉండొచ్చు,. కానీ కాసేపయ్యాక ఆలోచిస్తే.. 'ఈ పోలిక ఎంత దారుణం' అని స్వయంగా సుకుమార్‌కే అనిపించి ఉండొచ్చు అని నెటిజన్లు కామెంట్స్ వేస్తున్నారు.

# ఓ వైపు హీరోయిన్‌గా.. మరోవైపు స్పెషల్ సాంగ్



తొలిఅడుగు, సినిమా : వైష్ణవ్ తేజ్ తో రంగ రంగ వైభవంగా, అలాగే పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ హీరోగా నటించిన బ్రో సినిమాలో చేసింది. కానీ ఆ సినిమా కూడా అంతగా ఆకట్టుకోలేకపోయింది. కానీ ఈ అమ్మడు తన నటనతో ప్రేక్షకులను కవ్వించింది ఈ అమ్మడు. వరుసగా సినిమాలు ఫ్లాప్ అవ్వడంతో ఈ చిన్నదానికి ఆఫర్స్ తగ్గాయి. కానీ సోషల్ మీడియాలో ఈ చిన్నది తన అందాలతో కవ్విస్తుంది. కేతిక శర్మ 2021లో విడుదలైన రొమాంటిక్ సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది. ఆకాష్ పూరి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. ఆతర్వాత లక్ష్య అనే సినిమా చేసింది కానీ ఈ సినిమా ఫ్లాప్ అయ్యింది. వైష్ణవ్ తేజ్ తో రంగ రంగ వైభవంగా, అలాగే పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ హీరోగా నటించిన బ్రో సినిమాలో చేసింది. కానీ ఆ సినిమా కూడా అంతగా ఆకట్టుకోలేకపోయింది. కానీ ఈ అమ్మడు తన నటనతో ప్రేక్షకులను కవ్వించింది ఈ అమ్మడు. వరుసగా సినిమాలు ఫ్లాప్ అవ్వడంతో ఈ చిన్నదానికి ఆఫర్స్ తగ్గాయి. కానీ సోషల్ మీడియాలో ఈ చిన్నది తన అందాలతో కవ్విస్తుంది. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ అమ్మడు సంచలన నిర్ణయం తీసుకుంది. స్పెషల్ సాంగ్ కు ఓకే చెప్పింది ఈ చిన్నది. నితిన్ హీరోగా నటిస్తున్న రాబిన్ హుడ్ సినిమాలో ఈ అమ్మడు స్పెషల్ సాంగ్ చేస్తుంది. వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో కేతిక స్పెషల్ సాంగ్ చేస్తుందని అనౌన్స్ చేశారు. కేతిక పోస్టర్ ను కూడా రిలీజ్ చేశారు. ఇక ఇప్పుడు ఈ బ్యూటీ తన కొత్త సినిమాను అనౌన్స్ చేసింది. శ్రీవిష్ణు హీరోగా నటిస్తున్న సింగిల్ అనే సినిమాలో కేతిక హీరోయిన్ గా నటిస్తుంది. తాజాగా ఈ సినిమా టైటిల్ టీజర్ ను విడుదల చేశారు. ఇక ఈ సినిమా కేతికకు ఎలాంటి విజయాన్ని అందిస్తుందో చూడాలి.



# అభిమానులపై హీరో సిద్ధార్థ్ వ్యాఖ్యలు

తొలిఅడుగు, సినిమా : కెరీర్ ప్రారంభంలో లవర్ బాయ్ ఇమేజ్‌తో టాలీవుడ్‌ను ఊపేసిన తమిళ హీరో సిద్ధార్థ్, కొంతకాలం పాటు వరుస విజయాలతో తెలుగు ప్రేక్షకుల మనసు గెలుచుకున్నారు. అయితే ఊహించని విధంగా ఆయన కెరీర్ దారిదప్పటానికి దిగజారిపోయింది. వరుస ఫ్లాప్‌లు ఎదుర్కొంటూ సక్సెస్ కోసం ఎదురుచూస్తూ చివరికి తెరపై కనుమరుగయ్యారు. హీరోగా నిలదొక్కుకోవడం కష్టమవుతుండటంతో కొన్ని సినిమాల్లో అతిథి పాత్రలు కూడా పోషించారు. అయితే, సినీ ప్రస్థానంలో కేవలం సినిమా పరాజయాలే కాదు, వివాదాలతోనూ తరచూ వార్తల్లో నిలుస్తూ వస్తున్నారు. తాజాగా తన ఆరోగ్య పరిస్థితి గురించి ఓ షాకింగ్ స్టేట్‌మెంట్ ఇచ్చి తన అభిమానులను ఆశ్చర్యానికి గురిచేశారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, తాను అరుదైన వ్యాధితో బాధపడుతున్నానని, ఆ వ్యాధికి కారణం అభిమానులేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. స్టార్‌డమ్ అందుకోవాలని ఎంతగానో ప్రయత్నించినా, దానివల్లే తన ఆరోగ్యంలో మార్పులు చోటుచేసుకున్నాయని వివరించారు. "సినీ పరిశ్రమలో ఎంతో మంది హీరోలు స్టార్‌డమ్ కోసం పరితపిస్తుంటారు. నేనూ అదే చేశాను. అయితే, స్టార్‌డమ్ వచ్చాక జీవితాన్ని ఆస్వాదించాల్సిన సమయానికి నేను తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురయ్యాను. నా అభిమానులు నన్ను గాఢంగా ఫాలో అవ్వడం, నాతో మాట్లాడటానికి ఆసక్తి చూపడం మొదలయ్యింది. అయితే, వారితో మాట్లాడటం నాకు భయంగా మారింది. నాలో ఏదో అసహజమైన భయం పెరిగిపోయింది. రోజురోజుకూ ఆ భయం తీవ్రమై, మానసిక ఒత్తిడిని తెచ్చిపెట్టింది" అని వివరించారు. ఈ పరిణామాల కారణంగా ఒకసారి వైద్యుడిని సంప్రదించాల్సి వచ్చిందని, అప్పుడు తనకు "పోస్ట్ ట్రామాటిక్ స్ట్రెస్ డిజార్డర్" అనే అరుదైన వ్యాధి సోకిందని తెలిసిందన్నారు.

# మిస్ ఇళయా.. కొత్త సినిమా ఓపెనింగ్..



తొలిఅడుగు, సినిమా : తాజాగా ఓ కొత్త సినిమా ఓపెనింగ్ అయింది. కాస్మిక్ పవర్ ప్రొడక్షన్ బ్యానర్ పై కుషాల్ జాన్ హీరోగా వేముల జి దర్శకత్వంలో మట్టా శ్రీనివాస్ నిర్మాతగా, చాహితీ ప్రియా సహ నిర్మాతగా తెరకెక్కుతున్న సినిమా 'మిస్ ఇళయా'. ఈ సినిమా నేడు పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో మూవీ యూనిట్, పలువురు సినీ పత్రముఖులు పాల్గొనగా ప్రముఖ జ్యోతిష్య వాస్తు సిద్ధాంతి దింటకుర్తి మురళీ కృష్ణ పర్యవేక్షణలో పూజ కార్యక్రమం నిర్వహించారు. మూవీ ఓపెనింగ్ సందర్భంగా హీరో కుషాల్ జాన్ మాట్లాడుతూ.. ఈ సినిమా కథ వినగానే చాలా ఆసక్తిగా అనిపించింది. నేను ఇలాంటి పాత్ర చేయడం ఇదే మొదటిసారి. నా కెరీర్‌లో ఈ పాత్ర ప్రత్యేకమైన స్థానం సంపాదించుకుంటుంది అని తెలిపారు. డైరెక్టర్ వేముల జి మాట్లాడుతూ.. ఈ సినిమా ఓ వినూత్నమైన కథతో రానుంది. హీరో కుషాల్ జాన్ ఈ పాత్రకు న్యాయం చేస్తారు. సినిమాని అత్యున్నత ప్రమాణాలతో తెరకెక్కిస్తున్నాము అని అన్నారు. నిర్మాత మట్టా శ్రీనివాస్ మాట్లాడుతూ.. మా బ్యానర్ కాస్మిక్ పవర్ ప్రొడక్షన్ పై వస్తున్న ఈ సినిమా కోసం ఎంతో అన్వేషణ చేసి, మంచి కథను ఎంపిక చేసుకున్నాం. సినిమాకు అనుగుణంగా సాంకేతిక బృందం, నటీనటులను ఎంపిక చేసుకున్నాం. ప్రేక్షకులకు కచ్చితంగా ఈ సినిమా నచ్చుతుంది. మిస్ ఇళయా మొదటి షెడ్యూల్ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది. మరిన్ని వివరాలు త్వరలో ప్రకటిస్తాం అని తెలిపారు.

# ఆస్ట్రేలియా క్లీన్‌స్వీప్




**తొలిఅడుగు, :** వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25లో భాగంగా జరిగిన చివరి టెస్టును ఆస్ట్రేలియా విజయంతో ముగించింది. శ్రీలంకతో జరిగిన రెండో టెస్టులో 9 వికెట్ల తేడాతో ఆసీస్ గెలుపొందింది. సిరీస్‌ను 2-0 తేడాతో ఆసీస్ క్లీన్ స్వీప్ చేసింది. శ్రీలంక నిర్ధేశించిన 75 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కేవలం ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి అలవోకగా చేధించింది ఆస్ట్రేలియా. ఉస్మాన్ ఖావా జా(27), మార్నస్ లబు షేన్(26) అజేయంగా నిలిచి మ్యాచ్‌ను ముగించారు. అంతకుముందు 211/8 ఓవర్‌నైట్ స్కోరుతో నాలుగో రోజు ఆట ను ప్రారంభించిన శ్రీలంక తమ రెండో ఇన్నింగ్స్‌లో 231 పరుగులకే ఆలౌటైంది. దీంతో పర్యాటక ఆసీస్ ముందు కేవలం 75 పరుగుల లక్ష్యా న్ని మాత్రమే శ్రీలంక ఉంచగలిగింది. కాగా లంక బ్యాటర్లలో ఆల్‌రౌండర్ ఏంజెలో మాథ్యూస్ (76) టాప్ స్కోరర్. వికెట్ కీపర్ కుశాల్ మెండి స్ (48) రాణించాడు. ఈ మ్యాచ్ అనంతరం అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకనున్న సీనియర్ బ్యాటర్ దిముత్ కరుణరత్నే కేవలం 14 పరుగులే చేసి ఔటయ్యాడు. పతుమ్ నిషాంక (8), దినేశ్ చండిమాల్ (12), కమిందు మెండీస్ (14), కెప్టెన్ ధనంజయ డిసిల్వ(23) రాణించలేకపోయారు. ఆస్ట్రేలియా బౌలర్లలో మాథ్యూ కునేమన్, నాథన్ లియోన్ తలా నాలుగు వికెట్లు పడగొట్టి లంక పతనాన్ని శాసించారు. కాగా ఆస్ట్రేలియా ఇప్పటికే డబ్ల్యూటిసి ఫైనల్‌కు అర్హత సాధించింది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భారత్‌ను ఓడించి ఆసీస్ తమ టైటిల్ బెర్త్‌ను ఖారారు చేసుకుంది. జూన్ 11 నుంచి జూన్ 15 వరకు లార్డ్స్ వేదికగా జరగనున్న ఈ మహాపోరులో దక్షిణాఫ్రికాతో ఆసీస్ తలపడనుంది.

# రోహిత్ విధ్వంసం.. భారత్‌కు సిరీస్




**తొలిఅడుగు, :** ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ముందు ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో భారత్ జోరు కొనసాగుతోంది. వరుస మ్యాచ్‌లలో విఫలమవుతూ వస్తున్న టీమిండియా సారథి రోహిత్ శర్మ సెంచరీతో కదంతొక్కాడు. 90 బంతుల్లో 12 ఫోర్లు, 7 సిక్సర్లతో చెలరేగిన హిట్‌మ్యాన్ 119 పరుగులు చేసి భారత్ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. రోహిత్ తోడు మరో ఓపెనర్ శుభ్‌మన్ గిల్(60) సైతం అర్ధ శతకంతో చెలరేగి భారత్‌కు శుభారంభం ఇచ్చారు. మూడ వన్డేల సిరీస్‌లో భాగంగా ఆదివారం జరిగిన రెండో వన్డేలో భారత్ 4 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసింది. మరో మ్యాచ్ మిగిలుండగానే 2-0తో సిరీస్ కైవసం చేసుకుంది. రాణించిన రూట్, డక్కెట్.. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 49.5 ఓవర్లలో 304 పరుగులకే ఆలౌటైంది. బెన్ డక్కెట్(65), జోరూట్(69) హాఫ్ సెంచరీలతో రాణించగా.. లియామ్ లివింగ్ స్టోన్(41), జోస్ బట్లర్(34) కీలక ఇన్నింగ్స్ ఆడారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా(3/35)రాణించగా.. మహమ్మద్ షమీ, హర్షిత్ రాణా, హార్దిక్ పాండ్యా, వరుణ్ చక్రవర్తి తలో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం లక్ష ఛేదనకు దిగిన భారత్ 44.3 ఓవర్లలో 6 వికెట్లకు 308 పరుగులు చేసి విజయం సాధించింది. కెప్టెన్ రోహిత్ శర్మ శతక్కొట్టగా.. శుభ్‌మన్ గిల్ హాఫ్ సెంచరీతో రాణించాడు. శ్రేయస్ అయ్యర్(44), అక్షర్ పటేల్(41 నాటౌట్) బ్యాట్ ఝులిపించారు. ఘన విజయం సాధించింది. విరాట్ కోహ్లీ(5) మాత్రం తీవ్రంగా నిరాశపరిచాడు. ఇంగ్లండ్ బౌలర్లలో జేమీ ఓవర్టన్(2/27) రెండు వికెట్లు తీయగా.. ఆదిల్ రషీద్, లియామ్ లివింగ్ స్టోన్ తలో వికెట్ తీసారు. భారీ లక్ష్యచేధనకు దిగిన భారత్‌కు ఓపెనర్లు అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. హిట్ మ్యాన్ రోహిత్ శర్మ భారీ సిక్సర్లతో విధ్వంసం చేశాడు. పవర్ ప్లేలోనే టీమిండియా వికెట్ నష్టపోకుండా 77 పరుగులు చేసింది. పవర్ ప్లేలోనే రోహిత్ శర్మ 30 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించగా.. తర్వాత శుభ్‌మన్ గిల్ 45 బంతుల్లో అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. 136 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో పాతుకుపోయిన ఈ జోడీని జేమీ ఓవర్టన్ విడదీసాడు. శుభ్‌మన్ గిల్‌ను క్లీన్ బౌల్ చేశాడు. క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ తనదైన కవర్ డ్రైవ్‌తో బౌండరీ కొట్టాడు. కానీ అతన్ని ఆదిల్ రషీద్ పెవిలియన్ చేర్చాడు. ఈ పరిస్థితుల్లో శ్రేయస్ అయ్యర్‌తో కలిసి రోహిత్ శర్మ చెలరేగాడు. ఆదిల్ రషీద్ వేసిన 26వ ఓవర్‌లో రెండో బంతిని సిక్సర్ తరలించి 76 బంతుల్లో శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. రోహిత్‌కు ఇది 32వ శతకం. సెంచరీ అనంతరం మరింత దూకుడుగా ఆడిన రోహిత్ వేగంగా పరుగులు చేశాడు. లివింగ్ స్టోన్ బౌలింగ్‌లో ఆదిల్ రషీద్‌కు క్యాచ్ ఇచ్చి రోహిత్ వెనుదిరిగాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 70 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.

# గాయంతో సింధు ఔట్



**తొలిఅడుగు, :** భారత స్టార్ షట్లర్, రెండు సార్లు ఒలింపిక్ పతక విజేత పి.వి సింధు 2025 ఆసియా మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్స్ పోటీల నుంచి తప్పుకుంది. గతంలో మెడల్ సాధించిన భారత జట్టులో పి.వి సింధు కీలక పాత్ర పోషించింది. గాయంతో బాధపడుతున్న పి.వి సింధు చైనా వేదికగా జరుగనున్న ప్రతిష్టాత్మక పోటీలకు దూరమైంది. ఫిబ్రవరి 11-16న ఈ టోర్నమెంట్ జరుగనుండగా.. భారత జట్టు గువహటిలో శిక్షణ శిబిరంలో సాధన చేస్తోంది. సింధుతో పాటు లక్ష్యసేన్, హెచ్.ఎస్ ప్రణరు, సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టిలు సైతం శిక్షణ శిబిరంలోనే ఉన్నారు. ఆసియా చాంపియన్‌షిప్స్‌లో భారత్ కఠినమైన గ్రూప్-డిలో చోటుచేసుకుంది. గత సీజన్ రన్నరప్ దక్షిణ కొరియా, మకావులు ఈ గ్రూప్‌లో ఉన్నాయి. ఫిబ్రవరి 12న మకావు, 13న దక్షిణ కొరియాతో భారత్ తలపడనుంది. '2025 బ్యాడ్మింటన్ ఆసియా మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్స్‌లో ఆడటం లేదు. శిక్షణ శిబిరంలో సాధన చేస్తుండగా గాయమైంది. ఎంఆర్‌ఐ స్కానింగ్‌లో గాయం నుంచి కోలుకునేందుకు సమయం పడుతుందని తేలింది. భారత జట్టుకు నా శుభాకాంక్షలు' అని సింధు సోషల్ మీడియాలో వెల్లడించింది.

# రంజీ ట్రోఫీలో వికెట్ల వర్షం..




**తొలిఅడుగు,** ముంబై : ముంబై రంజీ జట్టు ఆటగాడు శార్దూల్ ఠాకూర్ హర్యానాతో జరిగిన మ్యాచ్‌లో అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శించాడు. 18.5 ఓవర్లలో 58 పరుగులిచ్చి 6 వికెట్లు పడగొట్టిన శార్దూల్, ముంబై జట్టుకు విజయంలో కీలక పాత్ర పోషించాడు. అతని ఈ అద్భుత ప్రదర్శనతో ఇంగ్లాండ్ పర్యటనలో భారత జట్టులో చోటు దక్కే అవకాశాలు మెరుగుపడుతున్నాయి. రంజీ ట్రోఫీలో ఇప్పటివరకు 32 వికెట్లు తీసిన శార్దూల్ బ్యాటింగ్‌లో కూడా అద్భుతంగా రాణిస్తున్నాడు. ముంబై స్టార్ ఆటగాడు శార్దూల్ ఠాకూర్ దేశీయ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శన కొనసాగుతోంది. రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్లో హర్యానాతో జరిగిన తొలి ఇన్నింగ్స్‌లో శార్దూల్ 6 వికెట్లు పడగొట్టాడు. శార్దూల్ ఆరు వికెట్లు పడగొట్టి హర్యానా తొలి ఇన్నింగ్స్‌ను 301 పరుగుల వద్ద ముగించాడు. తొలి ఇన్నింగ్స్‌లో ముంబై 315 పరుగులు చేయగా, ఇప్పుడు 14 పరుగుల ఆధిక్యంలో ఉంది. శార్దూల్ నిలకడగా అద్భుతమైన ప్రదర్శన ఇవ్వడం వల్ల, భారత సెలెక్టర్లు అతన్ని ఎక్కువ కాలం విస్మరించడం అంత సులభం కాదు. టెస్ట్ సిరీస్ కోసం ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్తున్న భారత జట్టు తరపున శార్దూల్ తన ఎంపికను నిరంతరం బలపరుస్తున్నాడు. హర్యానా తరపున ఓపెనర్ అంకిత్ కుమార్ ఒక ఎండ్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. కానీ, మరో ఎండ్ నుంచి పడిపోతున్న వికెట్ల కారణంగా ముంబైపై పెద్దగా ఒత్తిడి లేదు. అంకిత్ 136 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. కానీ, జట్టులోని మరే ఇతర బ్యాట్స్‌మన్ కూడా అర్ధ సెంచరీ చేయలేకపోయాడు. 18.5 ఓవర్లు బౌలింగ్ చేసిన శార్దూల్ కేవలం 58 పరుగులిచ్చి ఆరు వికెట్లు పడగొట్టాడు. అతను తన స్పెల్‌లో మూడు మెయిడెన్ ఓవర్లు కూడా బౌలింగ్ చేశాడు. ప్రస్తుత రంజీ సీజన్‌లో శార్దూల్ బ్యాట్‌తో పాటు బంతితో కూడా అద్భుతంగా రాణించాడు. అతను ఇప్పటివరకు తొమ్మిది ఇన్నింగ్స్‌ల్లో 44 సగటుతో 396 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో శార్దూల్ మూడు అర్ధ సెంచరీలు, ఒక సెంచరీ సాధించాడు. ప్రత్యేకత ఏమిటంటే ముంబై జట్టు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నప్పుడు శార్దూల్ తన పరుగులు సాధించాడు. ఈ సీజన్‌లో శార్దూల్ ఇప్పటివరకు 32 వికెట్లు పడగొట్టాడు. ఆస్ట్రేలియా పర్యటనలో టెస్ట్ సిరీస్‌లో భారత్ శార్దూల్‌ను చాలా మిస్ అయింది. ఇప్పుడు అతని ప్రదర్శన ఎంతగా ఉందంటే అతన్ని విస్మరించడం అంత సులభం కాదు. జూన్‌లో భారత్ టెస్ట్ సిరీస్ కోసం ఇంగ్లాండ్‌లో పర్యటించనుంది. ఈ సిరీస్ కోసం భారత జట్టు ఎంపికకు ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉంది. కానీ, శార్దూల్ తన ప్రదర్శనతో పర్యటనకు ఎంపికైన జట్టులో తన పేరు ఖచ్చితంగా ఉండేలా నిరంతరం చూసుకుంటున్నాడు.